# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 214

VEKUVA SAMAYAM TELUGU DAILY

★ Mahabubnagar ★ Hyderabad ★ Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శనివారం 05 సెప్టెంబర్ 2026








**ఢిల్లీ, సెప్టెంబర్ 4, సమయం ప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిర్వహించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ రాకెట్, భారతదేశపు తొలి జియోసింక్రోనస్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన EOS-05 (Earth Observation Satellite-05)ను నిర్దేశిత కక్ష్యలోకి అత్యంత కచ్చితత్వంతో ప్రవేశపెట్టింది. ఈ చరిత్రాత్మక విజయంపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'భారతదేశానికి గర్వకారణం' అని అభివర్ణించారు. 'ఇస్రో జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 ద్వారా EOS-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం భారత్‌కు ఎంతో గర్వకారణమైన క్షణం. ఇది మన దేశ అంతరిక్ష సాంకేతిక సామర్థ్యాలను, అలాగే ఇస్రో, భారతీయ పరిశ్రమల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యాన్ని స్పష్టం చేస్తోంది' అని రణధీర్ జైస్వాల్ సామాజిక మాధ్యమం X లో పేర్కొన్నారు. తొలి జియో-ఇమేజింగ్ ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఇది దేశ అంతరిక్ష రంగ నైపుణ్యానికి, ఆవిష్కరణలకు, పెరుగుతున్న సామర్థ్యాలకు ప్రతీక అని ప్రధాని పేర్కొన్నారు.




**సమయం ప్రతినిధి:** నేపాల్‌లో వరదల కారణంగా టన్నెల్స్‌లో చిక్కుకుపోయిన వారికోసం రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తాజాగా, రెస్క్యూ సిబ్బంది త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులను ప్రాణాలతో బయటకు తీశారు. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి చెందిన మెకానిల్ ఫోర్‌మ్యాన్ 30 ఏళ్ల షా, త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ 45 ఏళ్ల అమిర్ మహర్జన్‌లను టన్నెల్స్ నుంచి రక్షించారు. వరదల కారణంగా టన్నెల్స్‌లో బురదలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరూ 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డంతో అధికారుల్లో ఆశలు మొదలయ్యాయి. నేపాల్ వ్యాప్తంగా 12 హైడ్రోపవర్ ప్రాజెక్ట్సలో పని చేసే 900 మంది వరదల్లో గల్లంతయ్యారు. దాదాపు 500 మంది టన్నెల్స్‌లో చిక్కుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డంతో.. మిగిలిన వారు కూడా క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బయటకు వచ్చే సమయానికి ఇద్దరి చేతులు, కాళ్లకు గాయాలు ఉన్నాయని అధికారులు మీడియాకు తెలిపారు. టన్నెల్స్‌లో పాకటం కారణంగా వారికి గాయాలు అయి ఉండొచ్చని అన్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ అమిర్ మహర్జన్ సోదరుడు మీడియాతో మాట్లాడుతూ.. 'నాకెంతో సంతోషంగా ఉంది. గాల్లో తేలిపోతున్నట్లుగా ఉంది' అంటూ సంతోషం వ్యక్తం చేశాడు.




**సమయం ప్రతినిధి:** కెన్యాలో కార్యకలాపాలు నిలిపివేయాలంటూ ఆ దేశ అధ్యక్షుడు విలియం రూటో ఆదేశించిన నేపథ్యంలో టాటా కెమికల్స్ స్పందించింది. కెన్యా ఆర్థికాభివృద్ధిలో 2005 నుంచి తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్న టాటా.. పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామని చెప్పింది. మైనింగ్, బ్లూ ఎకానమీ, మారిటైమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ కోరిన సమాచారం సహా సంబంధింత డాక్యుమెంట్లను ఇప్పటికే సమర్పించామని టాటా కెమికల్స్ వెల్లడించింది. ప్రభుత్వం లేవనెత్తిన అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చామని, తదుపరి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. కెన్యా ప్రభుత్వ అధికారాన్ని తాము గౌరవిస్తామన్న టాటా కెమికల్స్.. చట్టపరమైన, నియంత్రిత్వ మార్గాల్లో చర్చించి సమస్యలను పరిష్కరించుకునేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. తమ ఉద్యోగులు, మగాదీ కమ్యూనిటీ, భాగస్వాములు, కెన్యా ఆర్థికాభివృద్ధే తమకు ముఖ్యమని తెలిపింది. కాగా.. టాటా కెమికల్స్ కెన్యాలో తన అనుబంధ సంస్థైన టాటా కెమికల్స్ మగాడి లిమిటెడ్ (TCML) ద్వారా కార్యకలాపాలు సాగిస్తోంది. ఆఫ్రికాలోనే అతిపెద్ద సోడా యాష్ తయారీ సంస్థగా పేరుగాంచిన ఈ సంస్థ మైనింగ్ కార్యకలాపాలు ఈ ఏడాది జులై 28 నుంచి నిలిచిపోయాయి.




**(సమయం ప్రతినిధి నారాయణపేట) :** నారాయణపేట్ జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల కిందట ప్రజల అవసరాల కోసం సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిని ఆ తర్వాత ప్రభుత్వానికి అప్పగించగా, ఆ స్థలంలో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టారు. జిల్లా పర్యటనలో భాగంగా ఇక్కడకు చేరుకున్న ముఖ్యమంత్రి పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగారు. స్థానికులందరితో మాట్లాడి వారి నుంచి విజ్ఞాపనలను తీసుకున్నారు. గతంలో భూమి కొనుగోలు చేసిన సందర్భంగా భూములిచ్చిన రైతులను గుర్తించి ముఖ్యమంత్రి వారితో మాట్లాడారు ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.



## కేఆర్ఎంబీ భేటీలో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కుదరని ఏకాభిప్రాయం




**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :** కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు (శుక్రవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. అయితే, నీటి పంపకాలపై ఏకాభి ప్రాయం కుదరలేదని తెలిపారు. సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయించామని వెల్లడించారు. తాగునీటిపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో 50:50 వాటా కావాలని కోరామని ఈఎన్సీ రమేశ్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 66:34 వాటా లెక్కన పంపిణీ చేయాలని డిమాండ్ చేసిందని అన్నారు. ఏపీ డిమాండ్‌ను తెలంగాణ వ్యతిరేకించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీళ్లను తీసుకుపోతోందని తెలిపారు. మొత్తం తెలంగాణ 200 టీఎంసీలు - ఏపీ 100 టీఎంసీలను అడిగిందని చెప్పారు. ప్రస్తుతం కేఆర్ఎంబీ పరిధిలో 142 టీఎంసీలు ఉన్నాయని ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు.

**ఈ భేటీ అసంతృప్తిగా ముగిసింది: ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి**

కేఆర్ఎంబీ త్రిమెన్ కమిటీ భేటీ అసంతృప్తిగా ముగిసిందని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి తెలిపారు. నాగార్జున సాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లను వాడుతుందని.. వాటిని వెంటనే నిలిపివేయాలని కోరామని అన్నారు. డ్రింకింగ్ వాటర్ వాటా 66:34 శాతం కేటాయింపులు జరపాలని ఏపీ కోరిందని చెప్పారు. 66:34శాతం వాటా ప్రకారం 97 టీఎంసీలు విడదల చేయాలని కోరారు. 66:34 శాతం వాటాకు తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి ప్రస్తావించారు. డ్రింకింగ్ వాటర్ వాటా 104 టీఎంసీలు ఏపీకి కావాలని కోరామని.. తెలంగాణ 200 టీఎంసీలు అడిగిందని తెలిపారు. పోతిరెడ్డిపాడు ఇతర ప్రాజెక్టల నుంచి వాటా మేరకే నీళ్లను వాడుతున్నామని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి పేర్కొన్నారు.




**హైదరాబాద్, సెప్టెంబర్ 04, సమయం ప్రతినిధి :** తెలంగాణ వ్యాప్తంగా చేయూత పథకానికి అర్హులైన అభ్యర్థులు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుదారులు చేసుకుంటున్నారు. దీనికి అవసరమైన ధ్రువపత్రాల కోసం రెవెన్యూ, సదరం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్దఎత్తున అప్లికేషన్లు రావడంతో ధ్రువపత్రాల మంజూరు ప్రక్రియ మరింత ఆలస్యం అవుతోంది. పత్రాలు ఆలస్యంగా మంజూరు అవుతుండడంతో అభ్యర్థులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం, సెర్ప్(సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) కీలయ నిర్ణయం తీసుకుంది. కొత్త దరఖాస్తుదారులు ముందుగా ఆన్‌లైన్, నిర్దేశిత మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశమిచ్చింది. కానీ, వెరిఫికేషన్ చేసే సమయంలో మాత్రం సంబంధిత ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించవలసి ఉంటుంది. కాగా.. కొత్త పింఛన్ దరఖాస్తు గడువు సెప్టెంబరు 15లోగా ముగియనున్నది. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులను స్వీకరించని నేపథ్యంలో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## సూరారం అభివృద్ధికి రూ.2.04 కోట్ల నిధులు

**సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎంపీ డీకే అరుణ**

**సూరారాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**సమయం: సెప్టెంబర్ 4. మహబూబ్‌నగర్ :** గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. బాలానగర్ మండలం సూరారం గ్రామ పంచాయతీలో రూ.2.04 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూరారం ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 20 గ్రామాలను హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. తొలి దశలో ఐదు గ్రామాలకు సుమారు రూ.7.72 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని అభినందించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తాగునీరు, విద్యుత్ లైటింగ్, డ్రైనేజీ, పరిశుభ్రత వంటి మౌలిక వసతులు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సూరారం గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచి, ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన సూరారం ప్రాథమిక పాఠశాల భవనం స్థానంలో వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నూతన భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. వి.బి.జి.ఆర్.ఎం.జి. చట్టం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. సూరారం గ్రామంలో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, సమస్యను తక్షణమే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులను పంపించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

2వ పేజీలో...

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి శక్తులు ఉడిగాయా? ఉన్నాయా?

క్రమబద్ధంగా జరిగే ఎన్నికలూ, అధిక సంఖ్యలో పాల్గొనే ఓటర్లూ, శాంతియుతంగా ప్రభుత్వాలు మారటాలూ.. ప్రజాస్వామ్యమంటే ఇదే అనుకుంటాం. ఇలా చూస్తే మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ఘనమైందిగా కనిపిస్తుంది. ఏ దేశమూ మనకు సాటిరానిదిగానే అనిపిస్తుంది. దీన్నే అసలుసిసలైన ప్రజాస్వామ్యంగా భావిస్తే అందరికంటే ర్యాంకుల్లో మనమే ముందుంటాం. కానీ వీ-డెమ్ (వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ) ఇనిస్టిట్యూట్ తాజాగా మన ప్రజాస్వామ్యానికి ఇచ్చిన ర్యాంకు చాలా దయనీయంగా ఉంది. 179 దేశాల్లో భారత్‌కు 106వ స్థానం లభించింది. కిందటి ఏడాది 100వ ర్యాంకు ఉంటే అది ఈ ఏడాది 106కు పడిపోయింది. అన్నిరకాల ప్రాథమిక హక్కులను హరించివేసిన 1975 నాటి ఎమర్జన్సీ కాలం తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఇంతటి దుస్థితికి దిగజారటం ఇప్పుడేనని వీ-డెమ్ నివేదిక పేర్కొంది. ఎన్నికల ద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే పార్టీలూ, నేతలూ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తూ, అసమ్మతిని నయానాభయానా అణచి, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసి.. తమకు ఎదురులేని రీతిలో వ్యవహారాలను నడపటాన్ని 'ఎలక్టొరల్ అటోక్రసీ'గా వర్ణించటం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారత్‌ను ఆ కోవలోకి చేర్చటమే కాదు... తాజా నివేదికలో మన దేశాన్ని పాకిస్థాన్, కజకిస్థాన్ సరసన వీడెమ్ నివేదిక నిలబెట్టింది. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం లోపించటం, ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోవటం, ప్రభుత్వ యంత్రాంగంలో నిష్పాక్షికత గణనీయంగా క్షీణించటం అనేవి ఒక ప్రజాస్వామ్య దేశంగా భారత్ ర్యాంకు పడిపోవటానికి కారణాలుగా వీ-డెమ్ వ్యాఖ్యానించింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు అడ్డంకులూ, పౌరసమాజానికి తన గళం వినిపించటంలో వివిధ రూపాల్లో ఎదురయ్యే ఇబ్బందులూ భారత ప్రజాస్వామ్య నాణ్యతను బాగా దెబ్బతీశాయని కూడా విమర్శించింది. ఎలక్టొరల్ అటోక్రసీ మీదే గాక, 'డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్' అనే పేరు మీద కూడా ఇటీవల కాలంలో చాలా రచనలు వచ్చాయి. ఎలక్టొరల్ అటోక్రసీ అన్నా, డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్ అన్నా అర్థంలో పెద్దగా తేడాలేదు. ప్రజాస్వామ్యం అన్ని విధాలుగా దిగజారి ఆలోచనల్లో ఆచరణలో నియంతృత్వ ధోరణులు పెరుగుతున్నాయని చెప్పటానికే ఆ రెండు పదబంధాలను వాడుతున్నారు. ప్రజాస్వామ్య క్షీణతా, నియంతృత్వ ధోరణుల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రబలం అవుతుంటే, వాటి తాలూకూ విపరిణామాల వల్ల నష్టపోయేది సాధారణ ప్రజలే. ముఖ్యంగా పెద్దగా ఆస్తిపాస్తులూ లేకుండా వేతనాల మీద ఆధారపడేవారే అందులో ప్రధానంగా ఉంటారు. సంపదలో, ఆదాయంలో వాటా తక్కువగా ఉన్నవాళ్లే గొంతెత్తాల్సి వస్తుంది. అలా ఎత్తే అవకాశాలను తగ్గించటం ప్రజాస్వామ్య దేశాల్లో కూడా ఎక్కువవుతోంది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో మత, జాతి విద్వేషాల చుట్టూ ప్రజలను ఊపేసే నాయకులు రంగం మీదకు వస్తారు. వీళ్లందరూ ఎన్నికల్లో మెజారిటీ జనాభిమానం పొందుతారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లోపల నుంచీ బలహీన పరుస్తారు. 2000 సంవత్సరం తర్వాత అన్ని దేశాల్లో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటే అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తామనే జనాకర్షక నేతల ప్రాబల్యమూ పెరిగింది. భారత్ లాంటి దేశాల్లోనే కాదు... అమెరికాలో సైతం ప్రజాస్వామ్య క్షీణతపై ఆలోచనాపరుల్లో భయం పట్టుకుంది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను బహిరంగంగా తూలనాడటం, ఫలానా విధంగా తీర్పులు ఇవ్వాలని న్యాయస్థానాలను హెచ్చరించటం, చట్టసభలను ఖాతరు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం లాంటివి ప్రపంచ దేశాలన్నిటి మీదా ప్రభావం చూపుతున్నాయి. అన్నింటా అమెరికా వైపుచూసే వివిధ దేశాల్లోని పాలకులకు తాము ఆ దారిలో ఇంకా ఎక్కువ వేగంగా అడుగులు వేసేలా అవి ప్రేరణను ఇస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి అన్ని వైపుల నుంచి ఇలా సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలో దాని మనుగడపైనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఆర్థికశాస్త్రంలో రెండేళ్ల క్రితం నోబుల్ బహుమతి పొందిన డరాన్ అసెమోగ్లు ఈ సమస్యలన్నిటినీ విశ్లేషిస్తూ 'ఉదారవాద ప్రజాస్వామ్యానికి ఏమైంది?' అంటూ తాజాగా ఒక సమగ్ర పుస్తకాన్ని ప్రచురించారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఏం చేయాలన్నదే ఆయనకు ప్రధానం కాబట్టి ఆ కోణంలోనే కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆధునిక రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని అత్యుత్తమ వ్యవస్థగా, జీవన విధానంగా భావించే వారికి ఆయన ప్రతిపాదనలు ఆలోచనాత్మకంగా ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాన్ని మళ్లీ సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపరచేలా చేయగలగాలి. దాన్నే ఆయన 'వర్కింగ్ క్లాస్ లిబరలిజం'గా వర్ణించారు. అమెరికా, పశ్చిమయూరపు దేశాల్లో రెండో ప్రపంచయుద్ధం ముగిసిన నాటి నుంచి దాదాపు 30 ఏళ్లు ప్రజల జీవనప్రమాణాలు విశేషంగా మెరుగుపడ్డాయి. ఆర్థికరంగాన్నీ, ప్రజల, కార్మికుల బాగోగులనూ మార్కెట్ శక్తులకే వదలివేయకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ప్రజల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని పాలనకు ముఖ్య కర్తవ్యంగా భావించాయి. ఈ కారణంగానే ప్రజలు ఉదార ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచుకున్నారు. ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ తమకు అండగా ఉంటుందని భావించారు. 1950ల తర్వాత పరిశ్రమలు పెరిగాయి. ఉద్యోగాలు పెరిగాయి. కార్మికుల జీతాలు పెరిగాయి. మధ్యతరగతి విస్తరించింది. ప్రభుత్వసేవలు మెరుగయ్యాయి. విద్య, ఆరోగ్య రంగాల్లో ఎంతో పురోగతి సాధ్యమైంది. ఆర్థికాభివృద్ధి ఫలితాలు అన్నివర్గాల ప్రజలకూ చేరటం వల్ల 'ఈ వ్యవస్థలో నాకూ స్థానం ఉంది' అన్న భావన ప్రజల్లో బలపడింది. ఒకప్పుడు స్వేచ్ఛకూ, ప్రజాస్వామ్యానికీ, ఆర్థికాభివృద్ధికీ విజయవంతమైన నమూనాగా లిబరల్ డెమొక్రసీ కనపడింది. ఇప్పుడు దానికి గండిపడింది. ప్రజలతో ఆర్థిక, రాజకీయ సంబంధాన్ని క్రమంగా డెమొక్రసీ కోల్పోయింది. ఇది ఒక్కసారిగా జరగలేదు. 1980ల తర్వాత మొదలై 2000ల తర్వాత తీవ్రమైంది. 'మా ఉద్యోగాలు భద్రంగా లేవు. మా ఆదాయం పెద్దగా పెరగటం లేదు. మా పిల్లల భవిష్యత్తు మాకంటే మెరుగ్గా ఉంటుందన్న నమ్మకం కలగటం లేదు. రాజకీయ నాయకులు మా వినతులను వినటం లేదు. దేశం అభివృద్ధి అవుతోంది. కానీ ఆ ప్రయోజనం మాకు తగినంతగా దక్కటం లేదు' అన్న మాటలు సగటు మనుషుల నుంచి వినిపించటం ఇప్పుడు సాధారణమైంది. 'ప్రతి వ్యక్తికీ తనకు నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉంది'.. లిబరలిజం అంటే అంతకు మించి ఏముంటుంది? అని అనుకుంటే సంక్షోభం అర్థంకాదు. నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉండటం వల్ల జీవన ప్రమాణాలు వాటంతట అవే పెరగవు. స్వేచ్ఛను ఉపయోగించుకుని మెరుగైన జీవితాన్ని ఏర్పరచుకునే పరిస్థితులనూ, అవకాశాలనూ ప్రభుత్వాలు సృష్టించాలి. ఒకప్పుడు లక్షలాది కార్మికుల అవసరం ఉండేది. కార్మికులు కూడా సంఘటితంగా ఉండి డిమాండ్లు సాధించుకునేవారు. ఎక్కువ జీతాల కోసం పోరాడగలిగేవారు. వారికి రాజకీయ ప్రాధాన్యత ఉండేది. ఇప్పుడన్నీ పోయాయి. ఆటోమేషన్ పెరిగింది. ఫ్యాక్టరీలు కనుమరుగయ్యాయి. కార్మిక సంఘాలు బలహీనపడిపోయాయి. 1990ల తర్వాత (పోస్ట్ ఇండస్ట్రియల్) బాగా ఉన్నత చదువులు చదివిన వారికీ, టెక్నాలజీ నిపుణులకూ ప్రాధాన్యం పెరిగింది. ఉద్యోగాలన్నీ ఫైనాన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ రంగాలకు తరలిపోయాయి. సాధారణ చదువులు చదివినవారు వెనుకబడిపోయారు. వేతనాల్లోనూ విపరీత వ్యత్యాసాలు పెరిగాయి. సంప్రదాయ పరిశ్రమలు, రంగాలపై ఆధారపడినవాళ్లు స్థిరత్వాన్ని కోల్పోయారు. అందుకే కొద్ది ఉద్యోగాలను మాత్రమే కల్పించే విధానాలకు పెద్దపీట వేసిన నిపుణుల పట్ల వ్యతిరేకత ప్రబలింది. రాజకీయాల్లోనూ ఉన్నతవర్గాల ప్రాబల్యం పెరిగింది. వీరందరిపై మధ్య, కింది వర్గాల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఉపయోగించుకుని ట్రంప్ లాంటి నేతలు అధికారంలోకి వచ్చారు. ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్న విధానాలపైనా, వాటి సృష్టికర్తపైనా పోరాడుతున్నామంటూ ఉద్రేక ప్రసంగాలు చేసి ఎన్నికల్లో గెలిచారు. ఐటీ విప్లవం, ఆటోమేషన్ కలిగించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల నుంచి కృత్రిమ మేధ (ఏఐ) కూడా ప్రజలను గట్టెక్కించలేదు. ఏఐని ఎవరికి ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నారో పరిశీలిస్తే కానీ దాని ప్రభావం అర్థంకాదు. కార్మికులను తొలగించటం, నిరుద్యోగ భయాన్ని మరింత పెంచటం, వీటితో పాటు అసమానతలు మరింత హెచ్చేలా చేయటం... ఏఐ వల్ల జరిగితే సంక్షోభం యథాతథంగా ఉంటుంది.

# సూరారం అభివృద్ధికి రూ.2.04 కోట్ల నిధులు

మొదటి పేజీ తరువాయి

**దశలవారీగా 20 గ్రామాల అభివృద్ధి**

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, సూరారం గ్రామ అభివృద్ధికి ఇప్పటికే రూ.2.04 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు చేపట్టి గ్రామ మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు. గతంలో సూరారం గ్రామం జడ్చర్ల నియోజకవర్గంలో ఉందా, షాద్‌నగర్ పరిధిలో ఉందా అనే అయోమయం ఉండటంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఎంపీ డీకే అరుణను సూరారం గ్రామానికి రావాలని కోరినట్లు తెలిపారు. హెచ్‌ఎండీఏ పరిధిలోకి వచ్చిన నవాబ్‌పేట, బాలానగర్ మండలాలకు చెందిన 20 గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తొలి దశలో నందారం గ్రామానికి రూ.1.20 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.2 కోట్లు, మోదంపల్లికి రూ.1.41 కోట్లు, గుండేడ్ గ్రామానికి రూ.1.10 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు. తొలి దశలో ఐదు గ్రామాలకు నిధులు మంజూరయ్యాయని, మిగిలిన 15 గ్రామాలకు కూడా దశలవారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆగిపోయిన కొన్ని రోడ్లకు ఆర్థిక శాఖ నుంచి నిధులు ఇప్పించి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సూరారం రహదారికి డబుల్ రోడ్డు మంజూరైందని, మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. బాలానగర్ మండలంలో యంగ్ ఇండియా స్కూల్‌తో పాటు జవహర్ నవోదయ విద్యాలయం అందుబాటులోకి వస్తే విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలానగర్ మండలానికి జవహర్ నవోదయ విద్యాలయం రావడంలో ఎంపీ డీకే అరుణ కృషి కీలకమని, విద్యాలయం కోసం సుమారు 20 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, భూమిని అప్పగించే ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**సూరారాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. హెచ్‌ఎండీఏ నుంచి ఒక గ్రామ పంచాయతీకి రూ.2.04 కోట్ల నిధులు మంజూరు కావడం అభినందనీయమన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా, అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతతో పూర్తయితే సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ప్రస్తావించిన చెక్‌డ్యామ్‌లు, ట్రాక్టర్ల అవసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో బాలానగర్ మార్కెట్ చైర్మన్ గుమ్మల అశ్వినీ, సూరారం గ్రామ సర్పంచ్ యాదమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికై భూ సేకరణ గెజిట్ విడుదల

**ఇచ్చినా హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..**
**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వద్ద జేఏసీ నాయకుల సందర్శన సంబరాలు.**
**లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మించడమే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల..**

రంగారెడ్డి జిల్లా : రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ స్థలాన్ని షాద్ నగర్ జేఏసీ నాయకులు సందర్శించారు గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చి ఎమ్మెల్యే అయితే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిలబెట్టుకున్నారని అదే మాటతో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టుబట్టడంతో 587 కోట్లు భూ సేకరణకు కేటాయించారని వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గెజిట్ నెం140 ను 191,ఎకరాలకు విడుదల చేశారని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని కేసీఆర్ నుండి మొదలు పెడితే



స్థానిక మాజీ ఎమ్మెల్యే వరకు ఇక్కడి రైతాంగాన్ని మోసం చేశారని కానీ అధికారంలోకి వచ్చాక లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు జనార్దన్ వంగురి గంగిరెడ్డి, నర్సన్ గౌడ్, డైరెక్టర్ కరుణాకర్,బాదేపల్లి సిద్దార్థ, గొర్లరాము,గడ్డం జంగయ్య, నర్సింలు గణేష్, నక్క బాల్ రాజ్,కృష్ణయ్య,మందారం నర్సింలు, పరంజ్యోతి, బి. నర్సింలు,తదితరులు పాల్గొన్నారు..

# విశ్వాసానికి ప్రతిబింబం.. మెలోనికి మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ, సెప్టెంబర్ 4: ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (Post-war) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001–2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (X) ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు. ఈ మైలురాయి ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న నమ్మకానికి, విశ్వాసానికి ప్రతిబింబం' అని ప్రధాని మోదీ Xలో పోస్ట్ చేశారు. దౌత్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడంలో మెలోని వ్యూహాత్మక సహకారాన్ని నొక్కిచెబుతూ ప్రధాని మోదీ.. 'భారత్–ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కూడా కీలక పాత్ర పోషించింది. మన ఇరు దేశాల ప్రజల కోసం ఒక సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి, మన సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాను'. రాబోయే సంవత్సరాల్లో ఆమె నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని మోదీ తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 ఏళ్లలో దాదాపు 68 ప్రభుత్వాలు మారిన ఇటలీ రాజకీయాల్లో, ఒక ప్రభుత్వం పూర్తికాలం స్థిరంగా కొనసాగడం అత్యంత అరుదైన విషయం. అటువంటి రాజకీయ వాతావరణంలో అక్టోబర్ 2022లో ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మెలోని, అత్యంత స్థిరమైన పాలనను అందిస్తూ ఈ మైలురాయిని చేరుకున్నారు.

# దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు : ప్రభుత్వ విప్





మహబూబ్ నగర్ : మన దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని లక్ష్మీనగర్ కాలనీలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరీ మాత ఆలయ ప్రాంగణంలో ముడా నిధులు 17 లక్షలతో చేపట్టనున్న షెడ్ విస్తరణతో పాటు ఇతర అభివృద్ధి పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఊరు బాగుండాలంటే గుడి, బడి బాగుండాలి" అనే సంకల్పంతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి కులమతాలకు అతీతంగా అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధితో పాటు, అన్ని వర్గాల పిల్లలు చదువుకునే పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నానని తెలిపారు. గుడి, బడి బాగున్నప్పుడే మన వేల సంవత్సరాల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించగలమని ఆయన అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాదని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను తరతరాలకు అందించే పవిత్ర క్షేత్రాలని పేర్కొన్నారు. మన పూర్వీకులు అందించిన ఆధ్యాత్మిక సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేవాలయాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. అదే సమయంలో అన్ని మతాలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరి ప్రార్థనా స్వేచ్ఛను కాపాడుతూ సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మన సంప్రదాయాలను కాపాడుకుంటూనే అన్ని వర్గాల ప్రజలతో కలిసి సమాజ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నగర సమగ్ర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న 603 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులతో పాటు, తన సొంత నిధులతో చేపడుతున్న విద్యా వాలంటీర్ల వ్యవస్థ గురించి ఆయన వివరించారు. నగర అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. మీ అందరి సహకారం, ప్రోత్సాహం, ఆశీస్సులతో మహబూబ్‌నగర్ అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతకుముందు ఆయన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, తిరుమల శ్రీ లత వెంకటేష్, రమేష్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, నరేష్, శరత్ చంద్ర, తుప్పలి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు జయప్రకాష్, భూషన్ పాండే, గన్నోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతాలు





**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి సెప్టెంబర్ 4 :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రావణమాస 4వ శుక్రవారంనాడు వేద మంత్రోచ్చారణల మధ్య సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో మహిళలు దేవాలయ అధ్యక్షులు ఆకారపూ విశ్వనాథం తెలిపార

ఆలయ ప్రధాన అర్చకుడు పి.నవీన్ కుమార్ వరలక్ష్మీ వ్రతాలను వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆయన వ్రత విశిష్టతను వివరిస్తూ పరమ శివుడిని పార్వతి దేవి వరంగా కోరిన వ్రతమే వరలక్ష్మీ వ్రతం అని ఆయన అన్నారు. శ్రీసూక్తం ప్రధానంగా చారుమతి బ్రాహ్మణ మహిళ మొదట ఆచరణతోపూజించి,భారతీయులకు అందించిన వరమని తెలిపారు. అమ్మవారిని వివిధ విశేష పూజా ద్రవ్యాలు,ప్రత్యేక మంత్రములతో పూజించిన వారికి అష్టైశ్వర్యాలు వారి

**29 మహిళా కుటుంబాలచే వరలక్ష్మి వ్రతాలు**
**వరలక్ష్మి మాతను పూజించిన వారికి అష్టైశ్వర్యాలు ప్రాప్తి**
**భక్తి శ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, భక్తులు**

కుటుంబం సౌభాగ్యం,ఆరోగ్యంగా ఉంటుందని ధన,ధాన్య,ధైర్య,సిద్ధి , శౌర్య,విద్య ,సంతానం,వరాలు,ఐశ్వర్యాలు పొందుటకు అత్యంత సులభమైన మార్గం వరలక్ష్మీ వ్రతం అని శ్రావణ మాసంలో మహా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రావణ నక్షత్రం లేదా శ్రావణ శుక్రవారం నాడు అమ్మవారిని వరలక్ష్మీ రూపంలో పూజించడం విశిష్ట పుణ్య ఫలితం అందుతుందని వివరించారు.అమ్మవారిని కొలచడం,కొలిచిన వారికి కొంగు బంగారంగా వరాలు ప్రాప్తిస్తుందని తెలిపారు.అనంతరం లలిత సహస్ర పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మహిళలు ఒకరికి ఒకరు సాంప్రదాయంగా,వాయనాలు, పసుపు, కుంకుమలు, అందజేసుకున్నారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.జ్ఞాన సరస్వతి నిత్య అన్నదాన ట్రస్ట్ వారిచే భక్తులకు సామూహిక భోజనాలు నిర్వహించారు.శ్రీ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు వేషదారులతో ఉట్లు కొట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కోశాధికారి దొడ్ల ఇందుమతి, శివశంకర్,బాల కళ్యాణం ఆశ్రమం చైర్మన్ దొడ్ల నారాయణరెడ్డి, భూపాల్ రెడ్డి,నవీన్ కుమార్, నందకిషోర్, కమిటీ సభ్యులు,మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసరలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు..**
**ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ప్రధాన చౌరస్తా**

కీసర, సెప్టెంబర్ 4: వేకువ సమయం : శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కీసర ప్రధాన చౌరస్తాలో శుక్రవారం కీసర యాదవుల ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని యాదవ కుల పెద్దలు, సంఘం నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, భక్తి కార్యక్రమాలతో ప్రధాన చౌరస్తా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. శ్రీకృష్ణుడికి పుష్పాలు సమర్పించి, నైవేద్యాలు పెట్టి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజల సుఖసంతోషాల కోసం పూజలు చేశారు.శ్రీకృష్ణుడి ఆశీస్సులతో కీసర గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కుటుంబాల్లో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనాలని యాదవ సంఘం నాయకులు, భక్తులు ఆకాంక్షించారు. గ్రామంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న యాదవులుజన్మాష్టమి వేడుకలకు యాదవ కుల పెద్దలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కీసర ప్రధాన చౌరస్తా భక్తులతో సందడిగా మారింది.



## సూర్యాపేట మీదుగానే శంషాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ జరగాలి:

# 'జలదీక్ష'లో గర్జించిన అఖిలపక్షం, బీజేపీ నేతలు





సూర్యాపేట, సెప్టెంబర్ 04: శంషాబాద్ – చెన్నై బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రం మీదుగానే అలైన్‌మెంట్ చేయాలని, ఇక్కడ ఖచ్చితంగా బుల్లెట్ ట్రైన్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సూర్యాపేట పట్టణంలోని స్థానిక ట్యాంక్ బండ్ వేదికగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో "జలదీక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోరాటానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పూర్తి మద్దతు ప్రకటించింది. మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశానుసారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు సంధ్యాల సైదులు ,పెన్పహాడ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు , చివ్వెంల మండల అధ్యక్షులు మాధవరపు అనిల్ ల ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ జలదీక్షా కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా, జలదీక్షా కార్యక్రమంలో లిబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట హక్కును కాలరాయొద్దు.. శంషాబాద్–చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) అలైన్‌మెంట్‌ను సూర్యాపేట మీదుగా కాకుండా మార్చాలని చూడడం దుర్మార్గం. మొదట ప్రతిపాదించిన విధంగా జాతీయ రహదారి 65కు సమాంతరంగా సూర్యాపేట మీదుగానే ఈ రైలు మార్గాన్ని నిర్మించాలి.అభివృద్ధికి గుండెకాయ సూర్యాపేట ,వ్యాపార, విద్యా, భౌగోళిక రంగాల్లో సూర్యాపేట జిల్లా ఎంతో వేగంగా దూసుకుపోతోంది. ఇటువంటి కీలక ప్రాంతాన్ని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుండి తప్పిస్తే ఇక్కడి ప్రజలకు, భవిష్యత్ తరాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జిల్లాలో ఉన్న మంత్రి ‌ఉ ఎమ్మెల్యేలు ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా స్పందించకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారు... ప్రజలు, రైతులు, యువత ఈ అన్యాయాన్ని సహించరు. రైల్వే కనెక్టివిటీ సాధించే వరకు అఖిలపక్షంతో కలిసి బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పోరాడుతాయి..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూర్యాపేట ప్రజల సెంటిమెంట్‌ను, అవసరాలను గుర్తించి తక్షణమే పాత అలైన్‌మెంట్‌ను పునరుద్ధరించాలని, ఇక్కడ బుల్లెట్ రైల్వే స్టేషన్ సాధన కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు.ట్యాంక్ బండ్ వేదికగా జరిగిన ఈ జలదీక్షా కార్యక్రమంలో నాయకులు నీటిలో నిలబడి, ప్లకార్డులు చేతబూని "సూర్యాపేటకే బుల్లెట్ ట్రైన్ – సూర్యాపేటకే రైల్వే స్టేషన్" అంటూ మిన్నంటేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, సర్పంచ్ సుందరి రామారావు , జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ గౌడ్, గోగుల రమేష్ , శివ రాత్రి రవి ,ఆరూరి శివ , ఎలుగూరి రామ్మూర్తి , సిరిపంగి ప్రసాద్ , బండపల్లి శ్రీనివాస్ , అయినాపురపు శ్రీనివాస్ ,శీలం శ్రీనివాస్, జోగం శ్రీనివాస్ , తండు సతీష్ , కాసర్ల శ్రీకాంత్ , ధరావత్ లక్ష్మణ్ మరియు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో బిఆర్ఎస్ వంట వార్పు





**దేవరకొండ, కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (సమయం ప్రతినిధి) :** కాంగ్రెస్ దగా పాలనకు "వంటా వార్పు"తో సెగ పుట్టించిన బీఆర్ఎస్ శ్రేణులు –మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం –ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను రానున్న ఎన్నికల్లో మహిళలు బొంద పెట్టడం ఖాయం దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండ మల్లెపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద "వంటా వార్పు" కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని, మహిళలకు స్కూటీలు ఇస్తామని చెప్పి పట్టించుకోలేదని, కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని ఆయన అన్నారు. మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధి చెబుతారని, ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మహిళలు బొంద పెట్టడం ఖాయమని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



వేకువ సమయం సెప్టెంబర్ 4, కీసర ప్రతినిధి: చీర్యాల శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఆధ్యా త్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకం గా అలంకరించి స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన ప్రసాదాలను భక్తులు ప్రత్యేకంగా తయారు చేశారు. వెన్న, నెయ్యి, పాలు, పెరుగు, బెల్లం, అటుకులు, శనగపప్పు తదితర పదార్థాలతో ప్రసాదాలను సిద్ధం చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

**భక్తిశ్రద్ధలతో ఊంజల సేవ**

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊంజల సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ స్వయంగా స్వామివారికి ఊంజల సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తిగీతాలు, కీర్తనలు ఆలపిస్తూ శ్రీకృష్ణుని స్మరించుకున్నారు. వేడుకల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు విజయవంతంగా నిర్వహించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

**హైదరాబాదులోని పలు డివిజన్లో అధ్యక్షులు నియామకం**
**నియామక పత్రాలను అందజేసిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్: హైదరాబాదులోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ చేరికలు మరియు నూతన నియామకాల కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. భావన వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు పార్టీలో నూతనంగా చేరిన వారికి కండువా కప్పి తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడిగా ఎ. మురళి, సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడిగా టి. శ్రీనివాస్ చారి, కవాడిగూడ డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఎ. సుమన్ కుమార్, కవాడిగూడ డివిజన్ జనరల్ సెక్రటరీగా పి. ప్రజాపతి, బేగంపేట్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా వి. అర్జున్‌లను నియమిస్తూ మల్లన్న గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. కిషోర్ కుమార్ గౌడ్, రెహ్మత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రామన్ గౌడ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# పర్సంటేజీల మంత్రులను కొండా సురేఖలా తొలగించాలి

## -పాలమూరు వంటావార్పులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) : ప్రభుత్వం ఇచ్చిన హామీలతో మోసపోయింది మహిళలే.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు.. గౌరవం లేదు.. వేధింపులు.. హత్యలు.. అత్యాచారాలు పెరిగాయని మాజీ మంత్రి శ్రీనివాస్గౌడ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని బీ ఆర్ ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వంట వార్పు కార్యక్రమం లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అంత కంటే ముందు పార్టీ కార్యాలయం నుంచి అంబెడ్కర్ చౌరస్తా మీదుగా తెలంగాణ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రసంగం ఇలా సాగింది. 4000 వేల పెన్షన్ ఇస్తామని.. ఇంట్లో అర్హులైన అందరికీ ఇస్తామని చెబితే మోసపోయి ఓట్లు వేశారు. తులం బంగారం ఇస్తామని మాట తప్పింద్రు.. కళ్యాణ లక్ష్మి అందడం లేదు. పేదింట్లో ఆడపిల్ల పెళ్లి భారంగా మారింది. పుట్టిన పిల్లలకు కేసీఆర్ కిట్ లేదు.. ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు.. మహిళలకు పౌష్టికాహారం అందడం లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు కేసీఆర్ కిట్.. ఆడపిల్ల పుడితే 13 వేలు, మగ పిల్లవాడు పుడితే 12 వేల ప్రోత్సాహకంతో పాటు కెసిఆర్ కిట్ ఇచ్చాము. మహిళలకు నీటి ఇబ్బంది లేకుండా ఇంటింటికీ నల్లా ఇచ్చి నీరు ఇచ్చాము. మహిళలకు స్కూటీ ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. పొలాలు ఎండుతున్నాయి.. యూరియా దొరకడం లేదు.. పెన్షన్ సరిగ్గా రావడం లేదు అంటూ మహిళలు చెబుతున్నారు. రైతులు చనిపోతే రైతు బీమా ఇస్తే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేది.. కానీ ఇప్పుడు నిలిపివేశారు. కేసీఆర్ వెంట ఉంటామని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కేసులకు భయపడవద్దు.. మనల్ని ఇబ్బంది పెట్టిన వారికి సమాధానం చెప్తాము.. కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాము. నియోజకవర్గం పరిధిలో 400 ఎకరాల భూములను (22A)నిషేధిత జాబితాలో పెట్టారు... ఇండ్లు.. భూములు నిషేధిత జాబితాలో పెట్టారు. నిషేధిత జాబితాలో పెట్టి భూములు కబ్జా చేయడానికి.. పర్సంటేజీల కోసం ఇలా నిషేధిత జాబితాలో పెట్టారు. కలెక్టర్.. ఇతర అధికారులు నిషేధిత జాబితాపై స్పష్టత ఇవ్వాలి. ఇలాంటి వ్యవహారాలకు కారణమైన పొంగులేటిని కొండా సురేఖ లెక్క తొలగించాలి. చాలా మంది మంత్రులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి.. వారిపై చర్యలు తీసుకోవాలి. వందలాది, వేలాది మంది మహిళలు నిరసన కార్యక్రమంలో పాల్గొంటు న్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద, మహిళా కార్పొరేటర్లు ఆర్.జ్యోతి, సరస్వతి, మంజుల, మీరబాయ్, లక్ష్మి, నాయకురాళ్లు జ్యోతి, సుధా శ్రీ, సుధ, గాయత్రి, తిరుపతమ్మ, లావణ్య, ప్రతిభ, జహీదా భాను, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్, మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఆధ్వర్యంలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించిన గులాబీ శ్రేణులు..

**1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి!**

**హామీలు ఎగ్గొట్టిన దగాకోరు ప్రభుత్వంపై నిరసనగా...**



(సమయం ప్రతినిధి ఆత్మకూరు) : ఆత్మకూర్ మండల కేంద్రంలో వంట-వార్పు కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వెయ్యి పాలనలో ఆరు గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పెన్షన్లు అలాగే కెసిఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసనగా ఈరోజు ఆత్మకూరు గాంధీ చౌరస్తాలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించమని ఆయన అన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి హామీలన్నీ అమలు చేయాలి లేదంటే సమస్యను ఇంకా ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎతీం మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, బి. ఆర్. ఎస్ విద్యార్థి యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవ గురుతరమైనది కొలువ లేనిది

దేవరకొండ:సెప్టెంబర్4 ( సమయం ప్రతినిధి) : దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రైవేట్ టీచర్స్ ఫోరం లోని ఉపాధ్యాయులను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒకరోజు ముందుగా ప్రైవేట్ టీచర్లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ప్రపంచంలో కొలువ లేనిదని వారి సేవలు ఎనలేని ప్రపంచానికి మేధావులను తయారు చేసే యంత్రాలు గురువులే అని కొనియాడారు. ఉపాధ్యాయులు అంధకారంలో ఉన్నటువంటి మనుషుల యొక్క జ్ఞానాన్ని వెలుగుమయం చేసేటటువంటి వృత్తి, విద్యార్థి యొక్క జీవితాలకు నైపుణ్యత, పరిజ్ఞానాన్ని, జీవిత లక్ష్యాలను సంస్కారాన్ని నేర్పించేటటు వంటి బాధ్యత గురువులకే ఉంది. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వరరావు, డి రుణాదేవి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ముడి అంజయ్య, ముడి రాజశ్రీ, ఎండి రంజాన్ బేగ్, ఆదారపు గణేష్, ఉడుత సలేశ్వర్ యాదవ్, బొడ్డు వెంకటరమణ, గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, పున్న బిక్షమయ్య, డాక్టర్ భాషా చౌహన్, ఆర్ జ్యోతి, ఎం సుజాత, కనీష్, లావణ్య, పర్వీన్, కే సంజీవ్, టి రవికుమార్, లచ్చిరాం నాయక్, ప్రైవేటు ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్రలో ఆల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ పాల్గొన్న మాజీ మంత్రి





(సమయం ప్రతినిధి దేవరకద్ర) మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్ల అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## వనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు....

## 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది: బీఆర్ఎస్ పార్టీ నేతలు...





వనపర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి గాంధీచౌక్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంచడంతో పాటు మహిళలకు నెలకు రూ. 2,500, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలస రమేష్ గౌడ్, వనపర్తి మండల అధ్యక్షుడు కే. మాణిక్యం మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా వితంతువులు, హెచ్ఐవీ బాధితులకు ఆసరా పెన్షన్లు అందించిందని నాయకులు గుర్తుచేశారు. 2014 నవంబర్ 14న కొత్తూరు మండలంలో ఆసరా పెన్షన్లను ప్రారంభించినట్లు తెలిపారు. వృద్ధులు, ఇతర పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే పెన్షన్లను పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లను మరింత పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పాటై 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరచింతలో భారీ బైక్ ర్యాలీ







**(సమయం ప్రతినిధి అమరచింత) :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ క్రీడలు మరియు యువజన శాఖ, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్, స్పోర్ట్స్ చైర్మన్, శివసేన రెడ్డి పిలుపు మేరకు, TG టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు మక్తల్ నియోజకవర్గం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అమరచింత మండలాలలో నిర్వహించిన భారీ సంబరాలు, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమరచింత మండల నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను మేము 1000 రోజుల్లో చేసి చూపించామని అన్నారు. ఎవరు పట్టించుకోలేని ధర్మపురం బీటీ రోడ్డు, నందిమల్ల బిటి రోడ్డు, 1000 రోజుల ప్రజా పాలనలో పూర్తి చేయడం జరిగింది. అమరచింత మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి రోడ్లు, డ్రైనేజీగా పనులను వేగవంతంగా కొనసాగుతున్న. అమరచింత మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైంది.

**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం..**

పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మక్తల్ నియోజకవర్గం లో గాని అమరచింత మండలం లో గాని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. అమరచింత పట్టణంలో రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామని, అమరచింత పట్టణంలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దగా చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, ముస్లింలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు వంటి హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రజలను దగా చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను నెరవేర్చిందని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో చేస్తుంటే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారు, జీర్ణించుకోలేక, ఫ్రస్టేషన్కు గురవుతున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత పాలనను బేరీజు వేసుకొని ఎంపీ, గ్రామ పంచాయతీ మరియు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను చిత్తుగా ఓడించారని తెలిపారు. అమరచింత మున్సిపాలిటీలో భారీ బైక్ ర్యాలీని దిగ్విజయంగా పూర్తి చేసి భారీ సంబరాలు చేసుకున్న అమరచింత మండల నాయకులు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, అమరచింత మండల, పట్టణ, నాయకులు, అమరచింత మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ డైరెక్టర్స్, ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ, సెల్స్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల విజయోత్సవం ఘనంగా నిర్వహణ చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు...



ఆత్మకూరు: మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలతో... తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మంత్రివర్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని నాయకులు, కార్యకర్తలు అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. 1000 రోజుల విజయోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో ఆత్మకూరు మున్సిపాలిటీ, మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు "జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్" అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి నాగమణి రాజేష్, మహేష్, పట్టణ కౌన్సిలర్లు, వెంకట్ నరసింహారావు,కాంగ్రెస్ మండల పార్టీ ప్రెసిడెంట్ నాగేష్, టౌన్ ప్రెసిడెంట్ ఈర్లదిన్నె శీను, పిట్టల శ్రీనివాస్, కరణ్ లాల్,పట్టణ కాంగ్రెస్ నాయకులు, వివిధగ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు ఉన్నారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు



(సమయం ప్రతినిధి షాద్నగర్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మహిళలు, రైతులు, వికలాంగులు, పేదల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. నందిగామ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్ పథకం అమలు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు, అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలి PDSU

(సమయం ప్రతినిధి ఆలంపూర్) : మనోపాడు మండల కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (PDSU) ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా PDSU జిల్లా అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాలని, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, తాగునీరు, విద్యా సౌకర్యాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో PDSU నాయకులు రాజ్ కుమార్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా

### కిడ్నీ మార్పిడి చికిత్సకు రూ.5 లక్షల ఎల్.ఓ.సీ అందజేసిన డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్



(సమయం ప్రతినిధి ఆలంపూర్) : అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం, ఎర్రవల్లి గ్రామానికి చెందిన యం.భగవాన్ జి రావు కుమారుడు యం.ఉదయ్ సాయి ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. వైద్య చికిత్సకు అయ్యే ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాన్ని మంజూరు చేసింది. ఈ ఎల్.ఓ.సీ పత్రాన్ని అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ మాట్లాడుతూ..! తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అంటే పేద, సామాన్య ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యమని అన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వైద్య సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీతో తమ కుమారుడి వైద్య చికిత్సకు ఎంతో ఊరట లభించిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఉదయ్ సాయి పూర్తి ఆరోగ్యంతో కోలుకునే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. వైద్య చికిత్సకు సంబంధించి భవిష్యత్తులో కూడా ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## సెప్టెంబర్ 06 న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి



ఆత్మకూరు : ఈ నెల 6 వ తేదీన ఆదివారం నాడు జరిగే TUCI రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని TUCI రాష్ట్ర నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు జ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా C రాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజుకి దిగజారి పోతున్నాయి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్సుగా మార్చి కార్మిక హక్కుల ఉల్లంఘనకు పాల్పడింది సమ్మె హక్కును కాల రాసింది కార్మికులు సంఘటితంగా తమ ప్రజాసామిక హక్కుల కోసం అడిగే పరిస్థితి లేకుండా చేసింది. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు స్వదేశీ దేశభక్తి బిజెపి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో 100% పెట్టుబడులను ఆహ్వానిస్తున్నది వానిజ ఒప్పందాలలో దేశ ప్రజలకు రైతులకు కార్మికులకు నష్టకరమైన ఒప్పందాలను కుదుర్చుకున్నది దేశంలోని కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు దేశ కార్మిక వర్గ శ్రమ శక్తిని పణంగా పెట్టింది. ఇలాంటి అనేక కేంద్ర ప్రభుత్వ విధానాలపై హర్యానా ఉత్తరప్రదేశ్ ఝార్ఖండ్ మహారాష్ట్ర గుజరాత్ తదితర ప్రాంతాలలో పారిశ్రామిక కార్మికులు వేలాది మందితో వీధిలోకి వచ్చి హక్కుల కోసం నినదించిన విషయం మనందరికీ తెలుసు అన్నారు. ఇలాంటి అనేక విశాలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విస్తృతమైన చర్చ జరిపి భవిష్యత్ కార్యక్రమాలు కార్మిక వర్గ పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు మాస్లామని, కురుమన్న, జిలాని, మన్నెం, సత్యనారాయణ, చెన్నయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లిలో సమైక్య భవన్‌కు శంకుస్థాపన



జడ్చర్ల సెప్టెంబర్ 4, సమయం ప్రతినిధి: జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవన్ నిర్మాణానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. సమైక్య భవన్ గ్రామ ప్రజల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







# విద్యా వాలంటీర్లు కేవలం పాఠాలు చెప్పేవారు కాదు..
# పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేవారు: ప్రభుత్వ విప్

(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) : విద్యా వాలంటీర్లు కేవలం పాఠాలు బోధించేవారిగా కాకుండా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులుగా పనిచేయాలని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఓకార్యక్రమంలో నియోజకవర్గంలోని 100 ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించేందుకు ఎంపికైన 100 మంది విద్యా వాలంటీర్లకు తన సొంత నిధులతో మొదటి నెల గౌరవ వేతనంగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.10 లక్షలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అకడమిక్స్‌తో పాటు నైతిక విలువలు, మంచి ఆలోచనా విధానం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ప్రత్యేకంగా మార్గనిర్దేశనం చేయాలన్నారు. చదువును మధ్యలోనే నిలిపివేయాలనుకునే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ ఇచ్చి, పిల్లల భవిష్యత్తుపై నమ్మకం కల్పించాలని సూచించారు. క్రీడలు, కళలు, ఇతర రంగాల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్న 'శతశాతం' కార్యక్రమాన్ని విజయవంతమైన మోడల్‌గా తీర్చిదిద్ది రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలన్నదే తన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి విద్యా సహాయక కార్యక్రమాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో విద్యార్థుల అభ్యాస పురోగతిని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు డిజిటల్ డేటా, ట్యాబ్లెట్లను






వినియోగించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. విద్యార్థుల చదువుపై ఇంటి వాతావరణం కూడా ప్రభావం చూపుతుందని, అవసరమైన సందర్భాల్లో తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేలా అవగాహన కల్పించాలని అన్నారు. 'శతశాతం' కార్యక్రమం వెనుక సుమారు 50-60 మంది శ్రమ, సమయం, ఆర్థిక సహకారం ఉందని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, సమాజానికి చేస్తున్న సేవ అని ఆయన పేర్కొన్నారు. విద్యా వాలంటీర్లు ఈ బాధ్యతను ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో స్వీకరించి, ప్రతి విద్యార్థి జీవితంలో మంచి మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి పిల్లవాడికి మంచి విద్య, మంచి ఆలోచన, మంచి భవిష్యత్తు అందించడమే 'శతశాతం' లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యా వాలంటీర్లు ప్రతి ఒక్కరూ సఫలీకృతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నెల లేదా వచ్చే నెలలో క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు గత నెల రోజులుగా పాఠశాలలో విద్యా వాలంటీర్లు చేసిన కార్యక్రమాల పైన ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం: ప్రభుత్వ విప్



(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ ఎస్. జగదీశ్వర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్‌లో జగదీశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జగదీశ్వర్ రెడ్డి చూపిన చొరవ, పట్టుదల ఎంతో విలువైనవని అన్నారు. పార్టీలకు అతీతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమై నదని కొనియాడారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఏపి మిథున్ రెడ్డి



మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల శ్రీ మురళీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ గారు,ప్రవీణ్ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆంధ్రావనికి పచ్చదనాన్ని అద్దుతున్నారు!

సమయం ప్రతినిధి : మానవ మనుగడకు మూలాధారం ప్రకృతే అన్న మౌలిక వాస్తవాన్ని విస్మరించి ఆధునిక మానవుడు పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నాడు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో ఎటువంటి వాతావరణ పరిస్థితులు ఎదుర్కొంటున్నామో మనం చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో నిర్దిష్టమైన ప్రకృతి నియమాల్ని పాటించడం, పటిష్ఠ చట్టాల్ని రూపొందించడం అత్యవసరం. కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే రాజధాని అమరావతిలో దాదాపు 51శాతం భూమి గ్రీన్ & బ్లూ జోన్ కోసం కేటాయించారు. ఇది ప్రపంచంలో ఏ రాజధానిలోనూ లేనంత ఎక్కువ. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే రెండు లక్షల మొక్కలు నాటారు.

## షాద్‌నగర్‌లో బాల గోకుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ-గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు.. విజేతలకు బహుమతులు**
**బాల గోకుల సమితిని అభినందించిన ఏసీపీ లక్ష్మీనారాయణ**
**భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలను**
**చిన్నారులకు చేరువ చేయడమే లక్ష్యం: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**



షాద్‌నగర్: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బాల గోకుల సమితి-షాద్‌నగర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ-గోపికల వేషధారణ పోటీలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్‌నగర్‌లోని సాయిరాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, అందె బాబన్న హాజరయ్యారు. సమితి ప్రతినిధులు వి. విజయ్ కుమార్, జి. సత్యనారాయణ, స్వాతిరెడ్డి, వంశీకృష్ణ, ప్యాట అశోక్ స్వాతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, షాద్‌నగర్‌లో ఇంత పెద్ద స్థాయిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు.చిన్నారులను మన సంస్కృతి, సంప్రదాయాలకు చేరువ చేసేలా కార్యక్రమాన్ని నిర్వహించిన బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని అభినందించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొనడం ద్వారా మన సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

**పిల్లలను భారతీయ విలువలతో తీర్చిదిద్దాలి: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**

బాల గోకుల సమితి-షాద్‌నగర్ అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజంపై ఉందన్నారు.పిల్లలను కేవలం విద్యలోనే కాకుండా భారతీయ విలువలు, నైతికత, సంస్కృతి, సనాతన సంప్రదాయాల పట్ల గౌరవంతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు మన పండుగలు, సంప్రదాయాలపై ఆసక్తిని పెంచవచ్చన్నారు.గత మూడు సంవత్సరాలుగా బాల గోకుల సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఏడాది ప్రజలు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. వేషధారణ పోటీల్లో విజేతలకు బహుమతులు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన వేషధారణ పోటీలకు డీవీఎన్ స్వామి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కృష్ణుడి వేషధారణ విభాగంలో మొదటి బహుమతి దివిక్ష, రెండో బహుమతి విద్యాశ్రీ, మూడో బహుమతి మహేష్ సాధించారు. గోపికల వేషధారణ విభాగంలో మొదటి బహుమతి నిత్యశ్రీ, రెండో బహుమతి అర్పిత, మూడో బహుమతి దివ్యాంక అందుకున్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి. వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, శ్రీనివాస్ చారి, హరీష్ ముదిరాజ్, విట్యాల నరసింహా, వెంకల్లో వెంకటేష్, సాయికుమార్, రిషికేష్, కాసోజు శివ, రమేష్, శ్రీరాం రెడ్డి ,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయిరాజ్ ఫంక్షన్ హాల్ ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల ఉత్సాహం, తల్లిదండ్రుల ఆనందంతో జన్మాష్టమి వేడుకలు సందడిగా సాగాయి. భవిష్యత్‌లో కూడా చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, నైతిక విలువలపై అవగాహన పెంపొందించేలా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని బాల గోకుల సమితి నిర్వాహకులు తెలిపారు.

# హామీలు.. హుష్‌కాకీ!

**కాంగ్రెస్ దగా పాలనపై వంటా-వార్పు**
**జడ్చర్లలో బీఆర్ఎస్ మూడో విడత నిరసన**

జడ్చర్ల సెప్టెంబర్ 4, సమయం ప్రతినిధి :కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో మూడో విడత నిరసన కార్యక్రమం గౌడ ఫంక్షన్ హాల్‌లో మహిళలు, వృద్ధులు, ఆడబిడ్డలు, వికలాంగులతో కలిసి వంటా-వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వృద్ధులు, మహిళలు, వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అనంతరం మహిళలు, వృద్ధులు, వికలాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ



వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాల్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి సెప్టెంబర్ 4:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన తక్షణ అవసరాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి గా ఉన్న ఎ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రేవేట్ హాల్ లో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె జంగయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభ మరియు విద్యా సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ గత పదేళ్లుగా ఎన్నో సందర్భాల్లో చేసిన డిమాండ్ల మేరకు ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించినప్పటికీ వాటి నిర్వహణ అశాస్త్రీయంగా కేవలం యుకేజి నుంచే ప్రారంభమైందని, రాష్ట్ర విద్యాశాఖ జీవో నెంబర్ 25 తీసుకువచ్చి అసంబద్ధంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ, కొందరు ఉపాధ్యాయులనే ఇన్స్ట్రక్షన్ టీం ల పేరిట అశాస్త్రీయమైన ప్రయోగాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమంటే పాఠశాలలను మూసివేయడం కాదని తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా మౌలిక వసతుల కల్పన జరగాలని, రైజింగ్ స్కూల్స్ లేదా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పైన పెట్టే నిధుల్లో కొద్ది పాటి నిధులతో గ్రామీణ పాఠశాలలను తీర్చిదిద్దవచ్చని తద్వారా నాణ్యమైన విద్యను అందించవచ్చని అన్నారు. మరో వక్త తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల దేశంలో వలన పేద మధ్యతరగతి వర్గాల పరిస్థితి నానాటికి ఆర్థికంగా దిగజారుతుందని




రాజకీయ బలంతో ఏకపక్షంగా అమలుపరుస్తున్న వివిధ చట్టాల వలన కార్మికులు రైతులు మధ్యతరగతి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని కనుక ఇటువంటి వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ ప్రసంగిస్తూ జూలై 1 2023 నుండి అమలు కావలసిన పిఆర్సీ మూడు సంవత్సరాలైనా అమలు పరచక పోవడం, ఆరు డిఏ లు బకాయిలు పెట్టడం ఉద్యోగులు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెన్షన్ తదనంతర చెల్లింపులను సకాలంలో చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి ఉపాధ్యాయులు ఉద్యోగులు నెట్టివేయబడ్డారని ఎన్ని వినతులు చేసినా ఫలితం లేకపోవడంతో అనివార్యంగా ఉమ్మడి గా ఐక్య ఉద్యమాలు చేపట్టారని కనుక ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగులకు బకాయి పడిన డిఏలను పెండింగ్ బిల్లులను చెల్లించాలని

**ప్రభుత్వ విద్య బలోపేతం అంటే పాఠశాలల మూసివేతనా?**
**ఎన్ఇపి 2020 అమలు రాష్ట్ర విద్యా రంగానికి పెను ప్రమాదం**
**విద్యా సదస్సులో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

లేకుంటే సెప్టెంబర్ 10 వ తేదీన లక్షలాది ఉద్యోగులు హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి 36 సంవత్సరాలు సుదీర్ఘ కాలం యుటిఎఫ్ సంఘంలో మండల స్థాయి నుండి పనిచేసి 2024 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా పరిషత్ హైస్కూలు తిమ్మాజిపేట నుండి ఆగస్టు 31 న ఉద్యోగ విరమణ పొందిన కె జంగయ్య గారిని అభినందించారు. సదస్సులో సీనియర్ నాయకులు మోతుకూరి నరహరి ఏపి మల్లయ్య ఎన్ కిష్టయ్య కె రాందాసు ఎం లక్ష్మయ్య ఇ సత్యనారాయణ రెడ్డి ఎస్ రవి ప్రసాద్ గౌడ్ సింహాచలం ఎం వెంకటప్ప ఎం రవి కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ చిన్నయ్య కొర్ర శంకర్ ఆర్ లలితా బాయి ఎం రమాదేవి జిల్లా ఉపాధ్యక్షుడు సి తిరుపతయ్య కోశాధికారి జె బాల్ రాజ్ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శులు ఎన్ నెహ్రూ ప్రసాద్ ఎన్ చంద్రశేఖర్ కె శంకర్ ఆర్ లక్ష్మణ్ పి మహేష్ బాబు కె రాజాబాయి శశికళ మరియు రాష్ట్ర కౌన్సిలర్లు ఎం కురుమయ్య కె లింగమయ్య వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నార.

## కురుమూర్తి స్వామి దేవాలయం దగ్గర MLA అనుచరగనం అక్రమ మైనింగ్ బయటపెట్టిన కొండ ప్రశాంత్





దేవరకద్ర నియోజకవర్గం : చిన్న చింతకుంట మండలం శ్రీ కురుమూర్తి దేవస్థానం రోడ్డు కాంట్రాక్టు పేరు మీద పెద్దగుట్ట నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఎమ్మెల్యే గారు మరియు వారి తమ్ముడు భాస్కర్ రెడ్డి రోడ్డు కాంట్రాక్టర్కు మరియు ఇతరులకు పెద్ద ఎత్తున అమ్ముతున్నారు. దేవుడి పేరు చెబుతూ కాంట్రాక్టర్కు చెరువు నుండి ఇసుక మరియు మట్టిని అమ్ముతున్నారు. మైనింగ్ కి సంబంధించిన అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా గుట్టల మట్టిని స్వాహా చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో వన్యప్రాణులు అడవి జంతువులు జీవిస్తున్నాయి. ఈ గుట్టలను తవ్వితే పర్యావరణం ఎంతో దెబ్బతింటుందని కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. కొండ ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ మేము కాంట్రాక్టర్ల పనికి అడ్డు రావడం లేదు. ఆ మట్టిని బయట ప్రైవేటు సంస్థల నుండి తీసుకోవాలి కానీ దేవస్థానాల గుట్ట నుండి తీసుకుంటే ఊరుకోబోమని కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. కాంట్రాక్టర్లు స్థానిక తహసిల్దార్ సహకారంతో ప్రభుత్వానితో ఇసుకను తీసుకోవాలని ప్రైవేటు వ్యక్తుల నుంచి తీసుకొని ప్రజల ఆస్తికి గండిపోతే చూసుకుంటూ ఊరుకోమని కాంట్రాక్టర్ కి హెచ్చరించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా చెక్ డ్యామ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో కర్వేనా ప్రాజెక్టుల్లో కూడా వేల సంఖ్యలో లారీల అక్రమ మట్టిని అమ్ముకుని పరాజయం పాలయ్యారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కి కూడా అదే గతి పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి , మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్వ రమేష్, భరత్ భూషణ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డాబా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షుడు బడుగుల రాజేశ్వర్ రెడ్డి,పబ్బా నరేందర్, అశోక్ రెడ్డి,జంపి,లోకేష్, ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరువు వల్ల నష్టపోయిన రైతాంగాన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**కాల్వలకు మరమ్మత్తులు చేసి సాగునీరుని విడుదల చేయాలి.**

ప్రతినిధి వనపర్తి : వనపర్తి జిల్లాలోని వనపర్తి రూరల్ ప్రాంతంలోనీ చందాపూర్, దత్తాయపల్లి, తాండాల గ్రామాల కరువు ప్రాంతాలను తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మరియు దత్తాయిపల్లి, చందాపూర్ రైతులతో కరువు వల్ల ఎండిపోయిన బోర్లను అక్కడి సాగు పంట భూములను పరిశీలించడం జరిగింది. ఈ గ్రామాలలో ఎండిపోయిన బోర్లను మరియు ఎండిపోతున్న బోర్ల నుండి వస్తున్న నీరు ఒక్క నిమిషం కూడా నీళ్లు రావడం లేదు కనీసం బోర్ల కనీసం మనుషులు త్రాగడానికి నిమిషం కూడా నీరు వచ్చే పరిస్థితి లేదు అంటే కరువు పరిస్థితులు ఎంత తీవ్రంగా కరువు ఉన్నదో తెలుస్తున్నది. వరినార్లు ఎండిపోతున్నాయి కనీసం తినడానికి ఒక్క మడి అయినా నాట్లు వేసుకుందామన్న చదును చేస్తున్న సందర్భంలో బోర్లలో నీరు ఎండిపోవడంతో దున్నినావు భూమిని అలాగే వదిలిపెట్టారు. పశువులకు పశుగ్రాసం లేదు, గొర్లు మేయడానికి పచ్చి గడ్డి లేదు ఉన్న గడ్డి ఎండిపోతున్నది సెప్టెంబర్ మొదటివారం కూడా దాటలేదు ఇంకా రెండు నెలలు తీవ్రంగా ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ పరిస్థితులు తెలియజేస్తున్నాయి పశువుల రైతులు గొర్ల కాపరులు కరువు పరిస్థితుల వల్ల తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రామాలకు సాగునీరును అందచేయడానికి కాలువల నిర్మాణం పూర్తికాలేదు మైనర్ రీపేర్లు చేసి కనీసం పశువులకు, గొర్రెలకు త్రాగడానికైనా నీరును విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో పంట భూములకు సాగునీరు ను విడుదల చేస్తామని చెప్పి నేటి కూడా సాగు నీరును విడుదల చేయడం లేదనీ రైతులు వాపోతున్నారు కనీసం పశువులకు, గొర్లకు తాగడానికి కాలువల ద్వారా విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్ నినో వల్ల కరువు వచ్చినందున దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనే విధంగా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతాంగ సమితి డిమాండ్ చేస్తున్నది. కార్యక్రమంలో చందాపూర్, దత్తాయిపల్లి రైతులు వెంకట్ రెడ్డి, ఎల్లన్న, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై భూత్పూర్‌లో బీఆర్ఎస్ సమరభేరి

సమయం: సెప్టెంబర్ 4, మహబూబ్‌నగర్ : భూత్పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భూత్పూర్ మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంసకర పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో భూత్పూర్ పట్టణం గులాబీమయంగా మారింది. ర్యాలీలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆల ప్రీతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులు, మహిళలు, ఆడబిడ్డలు, వికలాంగులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భూత్పూర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

**కాంగ్రెస్‌కు పిండం పెట్టే రోజు దగ్గరలోనే: ఆల**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టే రోజు దగ్గరలోనే ఉంది. కేసీఆర్ సైన్యం తిరగబడితే ఎలా ఉంటుందో నిన్న చూశారు. కాంగ్రెస్ కవ్వింపు చర్యలను తిప్పికొట్టాం. ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి" అని అన్నారు. బీఆర్ఎస్ హామీల అమలును మాత్రమే అడుగుతోందని, హామీలు అమలు చేస్తే తాము రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వికలాంగులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని ఆరోపించారు. ప్రజలకు హామీ ఇచ్చిన డబ్బులను వెంటనే చెల్లించాలని, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. కృష్ణా జలాలను వినియోగించుకుని రైతులకు సాగునీరు అందించే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రజల సంక్షేమం, పాలన, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదని విమర్శించిన ఆల.. ప్రజల భూములు, ఆస్తులను గుంజుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. అక్రమ కేసులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. అన్నింటికీ సమాధానం చెబుతాం. కేసీఆర్‌ను ప్రజలు ప్రతిరోజూ జ్ఞాపకం చేసుకుంటున్నారు" అని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

**కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది: శ్రీనివాస్ గౌడ్**

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనూ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. "కాంగ్రెస్ పని అయిపోయింది.. ఆ పార్టీ చేసిన మోసం ప్రజలకు అర్థమైంది" అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఆయన అన్నదమ్ముల అవినీతిపై కాంగ్రెస్ నేతలే మాట్లాడుతున్నారని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఆయన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ఎంపీ డీకే అరుణమ్మను కలిసిన అమరచింత మండల సర్పంచ్‌లు



(సమయం ప్రతినిధి అమరచింత) : చంద్రనాయక్ తండా, మస్తిపురం, సింగంపేట గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై నారాయణపేట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేర్వ రాజు గారి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రనాయక్ తండా, మస్తిపురం సర్పంచ్, సింగంపేట సర్పంచ్‌లు పాల్గొని ఆయా గ్రామాల్లోని అభివృద్ధి అవసరాలు, ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో మస్తిపురం గ్రామ ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ అందించినందుకు ఎంపీ డీకే అరుణమ్మ గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ మరువబోనని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులను అందుబాటులోకి తీసుకువచ్చి తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డీకే అరుణమ్మ గారు హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

## పదేళ్ల పాలనలో తెలంగాణకు, జోగులాంబ గద్వాల జిల్లాకు ఏం చేశారు? బహిరంగ చర్చకు సిద్ధమా?"

జోగులాంబ గద్వాల జిల్లా: బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న ధర్నాలు, రాస్తారోకోలపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు, ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. "పదేళ్లలో ఏం చేశారు?"బీఆర్ఎస్ నాయకులకు సంధ్య బాబు సూటిగా ప్రశ్నిస్తూ– "పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన మీరు తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టడం మినహా ప్రజలకు ఏం చేశారు? జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు మీ పాలనలో ఏం ఒరగబెట్టారో బహిరంగ చర్చకు వచ్చి చెప్పగలరా?" అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో నేను చెబుతాను.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో మీరు చెప్పండి.. బహిరంగ చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. పేదలకు సంక్షేమం అందిస్తుంటే ధర్నాలు ఎందుకు? కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని సంధ్య బాబు పేర్కొన్నారు. "ఇంటికొక ఉద్యోగం హామీ ఏమైంది?"బీఆర్ఎస్ పాలనలో "ఇంటికొక ఉద్యోగం" ఇస్తామని చెప్పి పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఎన్ని కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ, దళితులకు మూడెకరాల భూమి, కులవృత్తుల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై కూడా బహిరంగంగా సమాధానం చెప్పాలని అన్నారు. "ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు ఇవ్వండి"ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తడం ప్రజాస్వామ్యంలో సహజమని సంధ్య బాబు అన్నారు. అయితే ధర్నాలు, రాస్తారోకోల పేరుతో ప్రజలకు జరుగుతున్న మేలును అడ్డుకోవడం సరికాదన్నారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను ప్రశ్నల రూపంలో లేవనెత్తి, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని సూచించారు. "జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు మీ పాలనలో ఏం చేశారు?"జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ ప్రజల కోసం గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరాలు చెప్పాలని సంధ్య బాబు డిమాండ్ చేశారు. "నిజంగా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే బహిరంగ చర్చకు రావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై నిర్మాణాత్మకంగా సూచనలు ఇవ్వాలి. కానీ అభివృద్ధిని అడ్డుకునే విధంగా తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు" అని అన్నారు. "ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టంగా ఉంది"బీఆర్ఎస్ పాలనపై ప్రజలు తమ తీర్పును ఎన్నికల ద్వారా ఇప్పటికే వెల్లడించారని సంధ్య బాబు పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బీఆర్ఎస్ నాయకులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. "ప్రజల సమస్యలపై నిజంగా పోరాడాలనుకుంటే ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోండి. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు సహకరించండి. చేతనైతే పేదలకు మంచి చేయండి.. చేతకాకపోతే మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని అభినందించండి" అని అన్నారు. "అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారు"తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని సంధ్య బాబు ఆరోపించారు. పేదలకు జరుగుతున్న మేలును అడ్డుకోవడం ద్వారా బీఆర్ఎస్ నాయకులు రాబోయే ఎన్నికల్లో తమకు తామే రాజకీయ నష్టాన్ని తెచ్చుకుంటారని హెచ్చరించారు. "అవసరమైతే మనమందరం కలిసి ప్రజలకు మంచి చేద్దాం. చేతనైతే పేదలకు అండగా నిలుద్దాం. కానీ ప్రజలకు జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం మాత్రం మానుకోవాలి" అని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు సూచించారు.




టాలీవుడ్‌లోనే కాకుండా.. పాన్ ఇండియా వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లలో యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ వస్తున్న డ్రాగన్. తొలిసారి వీరి కాంబోలో సినిమా వస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి చిత్రాల తర్వాత ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండగా.. అటు 'దేవర' విజయం తర్వాత తారక్ చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఇక ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌తోనే ప్రశాంత్ నీల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మాస్ వినాశనం సృష్టించబోతున్నాడో స్పష్టమైంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నాయి. ప్రశాంత్ నీల్ ఆస్థాన సంగీత దర్శకుడు రవి బస్రూర్ మరోసారి తన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో థియేటర్లను షేక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. కన్నడ నటి రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుండగా.. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ దిగ్గజ నటుడు బిజు మీనన్, సీనియర్ నటి ఖుష్బు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో ఒక వార్త విపరీతంగా చక్కర్లు కొడుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో మరో ఇద్దరు బాలీవుడ్ నటులు కనిపించనున్నారనే టాక్ నడుస్తోంది. ఒకరు బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో షాహిద్ కపూర్ కాగా.. మరొకరు బాలీవుడ్ నటి ఆలియా భట్. ఒకవేళ ఆలియా భట్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమైతే, ఎన్టీఆర్‌తో ఇది రెండవ కాంబినేషన్ అవుతుంది. 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో కలిసి ఆలియా నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' ప్రపంచంలో ఎన్టీఆర్–ఆలియా మళ్లీ కలిసి కనిపిస్తే, అది అభిమానులకు విజువల్ ట్రీట్ కావడం ఖాయం. మరోవైపు, షాహిద్ కపూర్ ఎంట్రీ వార్త కూడా సినిమా రేంజ్‌ను ఒక్కసారిగా పెంచేసింది. ప్రశాంత్ నీల్ యాక్షన్ వరల్డ్‌లో షాహిద్ పాత్ర ఎలా ఉండబోతోంది? ఆయన స్క్రీన్ టైమ్ ఎంత? ఎన్టీఆర్‌తో ఫేస్–ఆఫ్ ఉంటుందా లేదా అనేది వేచి చూడాలి. ఈ ఇద్దరూ నిజంగానే ప్రాజెక్ట్‌లోకి వస్తే, 'డ్రాగన్' పాన్–ఇండియా రేంజ్ మరో లెవెల్‌కి చేరడం ఖాయం.




తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ అండ్ వర్సటైల్ యాక్టర్ సుహాస్ . కమెడియన్ గా కెరీర్ ని ప్రారంభించి హీరోగా, విలన్ గా నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపును అందుకుంటున్నాడు. తాజాగా సుహాస్ మండాడి సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నాడు. సూరి హీరోగా తెరకెక్కిన ఈ చిత్రానికి పుగజేంథి మతిమారన్ దర్శకత్వం వహించాడు. ఇక ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 10 న ఈ సినిమా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ స్పీడు పెంచిన చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై హైప్ పెంచుతుంది. కోస్తా తీరప్రాంత పడవల పందెంనేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో సుహాస్ ఒక వైల్డ్ విలన్ తరహా విలక్షణమైన పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన సుహాస్, క్లైమాక్స్ షూటింగ్ సమయంలో తమ చిత్రబృందం ఎదుర్కొన్న ప్రాణాంతకమైన అనుభవాలను వెల్లడించాడు. ఈ చిత్ర క్లైమాక్స్ సన్నివేశాలను దాదాపు 45 రోజుల పాటు సముద్రంలోనే చిత్రీకరించామని, ప్రతిరోజూ ఉదయమే పడవల్లో సముద్రంలోకి వెళ్లి, రోజంతా నీటిపైనే గడుపుతూ షూటింగ్ పూర్తి చేసుకుని సాయంత్రానికి ఒడ్డుకు వచ్చేవారమని తెలిపాడు. సముద్రంలో అలల తీవ్రత, ఊహించని వాతావరణ మార్పుల వల్ల షూటింగ్ సమయంలో 4 నుంచి 5 సార్లు పడవలు బోల్తా పడ్డాయని, ఆ క్షణాల్లో ప్రాణాలు పోతాయేమోననే భయం కలిగిందని సుహాస్ ఎమోషనల్ అయ్యాడు. కొన్నిసార్లు అసలు బతుకుతామో లేదో అనిపించిందని, ముఖ్యంగా క్లైమాక్స్ కోసం అయితే చచ్చి బతికామని చెప్పుకొచ్చాడు. జీవితంలో ఇంకెప్పుడు ఇలాంటి రిస్క్ ఉన్న సినిమాలు చేయనని, ఎందుకంటే రిస్క్ కన్నా జీవితం చాలా ముఖ్యమని సుహాస్ తెలిపాడు. ఈ సినిమా కోసం సుహాస్ మొత్తం 130 రోజుల పాటు పనిచేశాడు. తన పాత్ర బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ కోసం షూటింగ్‌కు ముందే 15 రోజుల పాటు ఒక తీరప్రాంత గ్రామంలో ఉంటూ ప్రత్యేక మేకోవర్ అయ్యాడు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ, కన్నడ మరియు మలయాళ భాషల్లో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో సుహాస్, సూరి ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.




ఈ నెల 6వ తేదీ ఆదివారం తెలుగు నిర్మాతల మండలి కార్యవర్గ సభ్యుల ఎన్నికల జరుగబోతోంది. ఇందులో ఇప్పటికే అధ్యక్షులుగా 'మన ప్యానెల్'కు చెందిన సి. కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన పదవుల కోసం 'మన ప్యానెల్', 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' పోటీ పడుతున్నాయి. తాజాగా ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో స్వతంత్ర నిర్మాతలకు అండగా నిలుస్తామని, అలానే నిర్మాతల ఆరోగ్య భద్రతకు హామీ ఇస్తామని వారు తెలిపారు. గత రెండు నెలలుగా మాత్రమే చిత్రసీమలో కొత్త ఉత్సాహం నెలకొని ఉందని, థియేటర్లు మళ్ళీ కళకళలాడుతున్నాయని వారు తెలిపారు. సినిమా అనేది కేవలం ఓటీటీ లేదా స్ట్రీమింగ్ ప్లాట్ ఫార్మ్ కోసం కాదని, వెండితెరపై ప్రేక్షకుడికి వినోదాన్ని ఇవ్వడం కోసమని వారు చెప్పారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, ఆర్థిక ఇబ్బందులు కలిగినా సినిమా మీద ప్రేమతో, నమ్మకంతో తామంతా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కె. ఎల్. దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'కొందరు ప్రతిసారి గిల్డ్ అని విమర్శిస్తారు. గిల్డ్ ద్వారా మేం కలెక్టివ్ బార్గెనింగ్ అనేది పెట్టి ప్రతి నిర్మాతకు పబ్లిసిటీ కోసం యాడ్స్ రేట్ అందుబాటులో ఉండేలా పెట్టాం. 2 పర్సెంట్ కమీషన్ రన్నింగ్ కోసం తీసుకుంటున్నాం. అలానే గిల్డ్ తరపున లీగల్ ఫైట్స్ చేస్తున్నాం. దాని వల్ల ఇండస్ట్రీ కీ ఉపయోగమే. నిజం చెప్పాలంటే నిర్మాతల మండలిలో ఫండ్స్ లేవు. దాని వల్ల అవన్నీ కావు కూడా. సి. కళ్యాణ్ 'మా ప్యానెల్' నుంచి ఇప్పటికే అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఆయన అందరి బాధ్యతలను చూడాలి. ఎవరైనా... ఈసీ మెంబర్స్ మెజారిటీ డెసిషన్స్ బట్టే నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

## Cinema




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం బాక్సాఫీస్ దగ్గర దూసుకు పోతున్నారు. ఒకవైపు పక్కా మాస్ యాక్షన్ మూవీస్ చేస్తూనే.. మరోవైపు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తూ తన మార్కెట్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు. ఈ ఏడాది ఇప్పటికే 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్స్ అందుకుని బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. 'కరుప్పు' సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించి రికార్డులు సృష్టిస్తే.. 'విశ్వనాథ్ అండ్ సన్స్' కూడా రూ. 200 కోట్లకు పైగా వసూళ్లతో సూర్య స్టామినా ఏంటో మరోసారి నిరూపించింది. ఈ ఊపులోనే సూర్య తన తదుపరి సినిమాలను పక్కా ప్లానింగ్‌తో లైనప్ లో పెట్టారు. ప్రస్తుతం ఆయన 'ఆవేశం' మూవీతో ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడు జితు మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' చేస్తున్నారు. ఈ సినిమా పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. దీని తర్వాత 'జై భీమ్' లాంటి మైండ్ బ్లోయింగ్ హిట్ ఇచ్చిన టీజే జ్ఞానవేల్ కాంబినేషన్‌లో 'సూర్య 48' పట్టాలెక్కనుంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇక సూర్య 49వ సినిమాకు హెచ్. వినోత్ దర్శకత్వం వహించనున్నారనే వార్తలు కోలీవుడ్‌లో బాగా వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు అసలు చర్చ అంతా సూర్య 50వ సినిమా గురించే జరుగుతోంది. సూర్య ల్యాండ్‌మార్క్ 50వ చిత్రాన్ని సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కించ బోతున్నట్లు సమాచారం. అది కూడా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో ప్రాచుర్యం పొందిన రోలెక్స్ క్యారెక్టర్ ఆధారంగా మూవీ అని తెలుస్తోంది. కమల్ హాసన్ హీరోగా వచ్చిన 'విక్రమ్' మూవీ క్లైమాక్స్‌లో సూర్య కనిపించింది కేవలం కొన్ని నిమిషాలే అయినా.. క్రూరమైన డ్రగ్ లార్డ్ 'రోలెక్స్'గా ఆయన చూపించిన విరూపరూపం థియేటర్లలో పూనకాలు తెప్పించింది. అప్పటినుంచి ఈ పాత్రపై సోలో సినిమా రావాలని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. సరిగ్గా అభిమానుల కోరికకు తగ్గట్టుగానే లోకేష్ కూడా రోలెక్స్ పాత్రతో ఒక ఫుల్ లెంగ్త్ మూవీ చేయడానికి స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. ఇటీవల ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా స్పందిస్తూ అప్‌డేట్ ఇచ్చారు. లోకేష్ ప్రస్తుతం రోలెక్స్ కథపై వర్క్ చేస్తున్నారని.. అయితే లోకేష్ కమిట్ అయిన ఇతర ప్రాజెక్ట్‌ల వల్ల ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుందో కచ్చితంగా చెప్పలేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్.. అల్లు అర్జున్‌తో చేయబోయే AA23 తో పాటు, 'ఖైదీ 2' సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. అటు సూర్య చేతిలో కూడా వరుసగా మూడు సినిమాలు ఉన్నాయి. దీంతో ఈ బిగ్గెస్ట్ మాస్ ప్రాజెక్ట్ పట్టాలెక్కడానికి మరో రెండు నుంచి మూడేళ్లు పట్టే అవకాశం ఉంది. ఏది ఏమైనా, 'విక్రమ్'లో కొన్ని నిమిషాలకే రచ్చ లేపిన రోలెక్స్.. పూర్తి స్థాయి సినిమాలో వస్తే బాక్సాఫీస్ రికార్డులు బద్దలవ్వడం ఖాయం.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085